18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## ఎన్టీఆర్ - కృష్ణా
సోమవారం 21 అక్టోబర్ 2024 పేజీలు 8







# నేటి నుండి

## పోలీసు అమర వీరుల స్మారకోత్సవాలు

### జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు



వివరాలు 2లో...
















## చర్చి ప్రాంగణంలో నిర్మించిన అతిథిగృహం ప్రారంభించిన ఎమ్మెల్యే

**పామర్రు అక్టోబర్ 20 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గ పరిధిలోని పెదపారుపూడి మండలం యలమర్రు గ్రామంలో బిలీవర్స్ చర్చి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన అతిథి గృహాన్ని స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రార్థనలకు వచ్చే భక్తుల కోసం చర్చ ఆవరణలో ప్రత్యేకంగా అతిథి గృహాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయమని పేర్కొన్నారు. చర్చిలలో ప్రార్థన కోసం వచ్చే వారి కోసం ఇటువంటి ఏర్పాటు చేయడం అభినందనీయం అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిలీవర్స్ చర్చి నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యత



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** రాష్ట్రప్రభుత్వం గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని చల్లపల్లి వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు అన్నారు. శనివారం చల్లపల్లి మండలం పురిటిగడ్డలో పల్లె పండుగ కార్యక్రమం జరిగింది. ఉపాధి నిధులు రూ.20లక్షలతో నాలుగు సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మాతంగి రమ్య, ఎంపీటీసీ రాజులపాటి అంకమ్మ, మాజీ ఎంపీటీసీ దేవభక్తుని గోపాలకృష్ణ, మాజీ సర్పంచ్ పరుచూరి సురేష్, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు మోర్ల శివ, ఈఓ శైలజ, వీఆర్వో కిరణ్, టీడీపీ గ్రామ అధ్యక్షుడు కైతేపల్లి నాగ శ్రీను బాబు, రాజులపాటి జగదీశ్ పాల్గొన్నారు.

## పున్నమిఘాట్ను పరిశుభ్రంగా ఉంచండి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** పున్నమి ఘాట్‌ను మరింత అందంగా పరిశుభ్రంగా ఉంచాలని అని వీఎంసీ కమిషనర్ అన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు అక్టోబర్ 22, 2024 సాయంత్రం 6:30 గంటల నుండి పున్నమి ఘాట్ బబ్బురి గ్రౌండ్స్‌లో జరగబోవు డ్రోన్ సమ్మిట్లో భాగంగా డ్రోన్ షో నిర్వహణ ఏర్పాట్లను అధికారులతో ఆదివారం ఉదయం పరిశీ లించారు. కృష్ణానది తీరంలో పున్నమి ఘాట్ వద్ద రైలింగ్ దగ్గర పేరుకు పోయిన వ్యర్థాలను చూసి త్వరతిగతిన పరిశుభ్రపరచాలని అధికారులను ఆదేశించారు. వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా గ్రౌండ్ ఉంచేటట్టు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. నిర్ణీత ప్రాంతాలలో త్రాగునీటి పాయింట్లను మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేసేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇంచార్జ్ డాక్టర్ సురేష్ బాబు, సూపర్ అంటేఏంటింగ్ ఇంజనీర్ (వర్క్స్) పి సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ యస్ ఎన్ ప్రసాద్ జాయింట్ డైరెక్టర్ అమృత్, పిఓయూసీడీ ఇంచార్జ్ డాక్టర్ లత, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ రజియా షబీనా తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకుల ఏర్పాట్ల పరిశీలన

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదివారం ఉదయం ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం ఎంజీ రోడ్డులో పర్యటించి పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకుల ఏర్పాట్లను పరిశీలించారు. అక్టోబర్ 21, 2024న జరిగే పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లకు పార్కింగ్, గ్రౌండ్ అరేంజ్మెంట్స్, పెరేడ్ మార్కింగ్ ట్రాక్స్, త్రాగునీటి సరఫరా, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాట్లను పరిశీలించారు. వేడుకలకు ఎటువంటి అంతరాయం కలగకుండా చూసుకునేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వేడుకలో పారిశుధ్య నిర్వహణ పక్కగా జరగాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఎస్టేట్ ఆఫీసర్ టి శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రామకోటేశ్వరరావు, ఇంజనీరింగ్ శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుండి పోలీసు అమర వీరుల స్మారకోత్సవాలు




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** అమరవీరుల స్మారకోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు సంసిద్దమైన కృష్ణాజిల్లా పోలీసు యంత్రాంగం ఈనెల 21 వ తేదీ నుండి 31 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో జరగనున్నాయి. విధి నిర్వహణలో అసువులు బాసిన అమర పోలీసును గుర్తు చేసుకోవడంతో పాటు సమాజంలో పోలీసుల కీలకమైన పాత్ర, విధులు, త్యాగాలు గురించి ప్రజల్లో అవగాహన తీసుకురావడమే ముఖ్య ఉద్దేశ్యంగా స్మారకోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది అని ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల వివరాలు. అక్టోబరు 21న అమరవీరుల సంస్మరణ దినం. ఈ నెల 21 ఉదయం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అమర వీరుల స్థూపం వద్ద జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసు అమర వీరుల సంస్మరణ దినం ఘనంగా నిర్వహించనున్నారు. మావోయిస్టులు, ఉగ్రవాదులు, తదితర అసాంఘిక శక్తులతో పోరాటమే గాక విధి నిర్వహణలో భాగంగా ప్రాణాలు అర్పించిన పోలీసు సిబ్బందిని స్మరించుకుంటూ నివాళులు అర్పించనున్నారు. స్మృతి పరేడ్ నిర్వహించి అమరులకు శ్రద్ధాంజలి ఘటించనున్నారు. బిల్ బోర్డ్స్, హోర్డింగ్స్ ప్రదర్శన21వ తేదీ నుండి 31వ తేదీ వరకు ప్రతి పోలీస్ స్టేషన్ల పరిధిలో ముఖ్యమైన కూడళ్ళ వద్ద పోలీస్ అమరవీరులకు సంబంధించిన బ్యానర్స్ హోర్డింగ్స్ ఫ్లెక్సీలు ప్రదర్శించబడతాయి పోలీస్ ఫ్లాగ్ ధరించుట21వ తేదీ నుండి 31వ తేదీ వరకు పోలీస్ ఫ్లాగ్ ను పోలీసు అధికారులు, సిబ్బంది ధరించాలి., ప్రజలు పోలీసువారి త్యాగాలను స్మరించుకుంటూ ధరించేలా అవగాహన కల్పించాలి. ఓపెన్ హౌస్ ప్రదర్శన 22వ తేదీ నుండి 31వ తేదీ వరకు జిల్లా పోలీస్ కార్యాలయం లోను, పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీసులు విధి నిర్వహణలో ఉపయోగించే ఆయుధాలు,పరికరాలు, సాధనాలు, సాంకేతిక ఉపకరణాలతో ఓపెన్ హౌస్ ప్రదర్శన నిర్వహించి విద్యార్థులు,ప్రజలకు అవగాహన కల్పిస్తారు. పోలీస్ అమరవీరుల స్వగ్రామల సందర్శన.22వ తేదీ నుండి 31వ తేదీ వరకు జిల్లాలోని పోలీసు అమర వీరుల గ్రామాల సందర్శన.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అమరలైన పోలీస్ సిబ్బంది త్యాగాలను స్మరిస్తూ జ్ఞాపికలను అందజేస్తారు. అమర వీరుల సేవలను వివరించడం. డిఎస్పీ స్థాయి పోలీసు అధికారులు, సిబ్బంది పోలీసు అమర వీరుల గ్రామాలు/పట్టణాలు సందర్శించనున్నారు. వక్తృత్వపు,వ్యాస రచన పోటీలు24వ తేదీ నుండి 27వ తేదీ వరకు సైబర్ నేరాల అరికట్టేందుకు తీసుకోవలసిన ముందు జాగ్రత్తలపై వ్యాసరచన వక్తృత్వపు పోటీలు విద్యార్థులకు నిర్వహించనున్నారు. జిల్లాలోని వివిధ పాఠశాలు/కళాశాలల్లోని విద్యార్థులకు చర్చా వేదికలు,వ్యాస రచన,వక్తృత్వపు పోటీలు పోలీసు అధికారులు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పర్యావరణ పరిరక్షించుటలో పోలీసుల పాత్ర అనే అంశంపై పోలీస్ సిబ్బందికి వ్యాస రచన, వక్తృత్వపు పోటీలు నిర్వహిస్తారు. దేశభక్తిని తెలిపే సందేశాత్మకమైన చిత్రాలు ప్రదర్శన. 21వ తేదీ నుండి 31వ తేదీ వరకు దేశభక్తిని తెలిపే ఒపెన్ థియేటర్ లలో సమాజ భద్రత కోసం అసాంఘిక శక్తులను అణచివేస్తూ త్యాగం, పరాక్రమాలు కనపరిచే పోలీసు దేశభక్తిని తెలిపే సందేశాత్మకమైన చిత్రాలను జిల్లా వ్యాప్తంగా ప్రదర్శింపనున్నారు. దేశభక్తిని తెలిపే సందేశాత్మకమైన దేశభక్తి చిత్రాలు ప్రదర్శిస్తారు. లిపోలీస్ బ్యాండ్ ప్రదర్శన 28వ తేదీ నుండి 30 వ తేదీ వరకు పోలీసు బ్యాండ్ షోలు, పోలీసు వాయిద్య బృందాల ప్రదర్శనలు నిర్వహించనున్నారు. పోలీసుల త్యాగాలు తెలియజేసే పాటలు ఆలపించనున్నారు. బ్లడ్ డొనేషన్ శిబిరాలులి 28వ తేదీ బ్లడ్ డొనేషన్ క్యాంప్‌లలో పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొని రక్త దానం చేయనున్నారు. అన్ని సబ్– డివిజన్లలో పోలీసుల కుటుంబాలకు మెడికల్ క్యాంప్ నిర్వహిస్తారు అమర వీరుల కుటుంబ సభ్యులలో ప్రత్యేక విజయాలు సాధించిన వారికి సన్మానం 30 తేదీన పోలీసు అమర వీరుల కుటుంబాల్లోని ప్రత్యేక విజయాలు సాధించిన వారికి సన్మానం చేయడం,వారి సేవలను ప్రశంసించనున్నారు. రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమం31వ తేదీన జిల్లా కేంద్రంగా "రాష్ట్రీయ ఏక్తా దివస్" కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఉదయం యూనిట్ రన్,సాయంత్రం కొవ్వొత్తులను ప్రదర్శిస్తు ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ నెల 31వ తేదీన పోలీసు అమర వీరుల స్మారకోత్సవాలు ముగియనున్నాయి.

# పడవ పోయి బండి వచ్చే డాం..డాం..డాం...

## పాత ఎడ్లంక వాసుల దారి కష్టాలు తీరేది ఎన్నడో..?



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** వరదలు తగ్గి నెల గడిచినా కృష్ణా నది గర్భం లో ఉన్న పాత ఎడ్లంక వాసుల కు రహదారి కష్టాలు తప్పడం లేదు. చివరకు పడవ కూడా అందుబాటులో లేక గ్రామస్తులు, విద్యార్థులు ఎడ్ల బండిపై నది దాటుతూ పిల్లలు పడవ పోయి బండి వచ్చే డాం డాం డాం అంటూ పాటలు పాడుకుంటున్నారు. కృష్ణానదికి గత నెల వచ్చిన వరదలకు కాలిబాట కొట్టుకుపోయింది. అప్పటి నుండి అవనిగడ్డ రావాలన్నా తిరిగి గ్రామానికి వెళ్లాలన్న కృష్ణా నది రేవు దాటేందుకు అవస్థలు పడుతున్నారు. వరదలు తగ్గి నెల రోజులైనా రాకపోకలకు ఏర్పాట్లు చేయకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం స్కూల్ విద్యార్థులను తమ భుజాలపై మోస్తూ గుండె లోతు నీటిలో నది దాటిస్తున్న వారు కొందరైతే ఎడ్ల బండిపై నది దాటుతున్న వారు కొందరు. కనీసం కాలిబాట ఏర్పాటైన చేయాలని, గ్రామంలోని మౌలిక వసతులు పై అధికారులు కాలయాపన తమకు శాపంగా మారిందని, ఎన్నికల హామీలు మరలా ఎన్నికలు వచ్చేవరకు ఏ నాయకుడికి గుర్తు రావేమో అని గ్రామస్తులు వాపోతున్నారు.

# ప్రభుత్వ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సబ్ కోర్ట్ జడ్జ్ బాబు నాయక్



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు అవనిగడ్డ లోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ వెనుకబడిన తరగతుల వసతి గృహాలను అవనిగడ్డ సబ్ కోర్ట్ సీనియర్ సివిల్ జడ్జ్ మండల న్యాయ సేవ అధికార కమిటీ చైర్మన్ బాబు నాయక్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఆదివారం రెండో వార్డ్ లోని వెనుకబడిన తరగతుల కళాశాల బాలికల వసతి గృహాన్ని అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రక్కన ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహం2 బాలికలవస్తి గృహం కళాశాల విద్యార్థుల వసతి గృహాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా హాస్టల్ భవనాలు పరిస్థితిని పరిశీలించడంతోపాటు శానిటేషన్ తాగునీరు ఆహార పదార్థాలకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఆహార పదార్థాలు నిల్వ ఉంచే స్టోర్ రూములను తనిఖీ చేశారు మెనూ ప్రకారం వారికి ఆహారం అందుతున్నది లేనిది విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వారి నివసిస్తున్న భవనాలు శిథిలావస్థకు చేరుకోవడంలో వారి రక్షణపై వసతి గృహాల అధికారులను ప్రశ్నించారు కొత్త భవనాల కోసం ప్రతిపాదనలు పంపినట్లు అధికారులు జడ్జికి వివరించారు. 1971 లో బాలికల వసతి గృహం నిర్మించగా అది సీధిలావస్థకు చేరుకుంది దానిలో విద్యార్థులను ఉంచరాదని సూచించారు. అదేవిధంగా బాలుర మరొక భవనం స్లాబ్ పెచ్చులు ఊడిపోవడంతో అది కూడా విద్యార్థులు నివసించేందుకు శ్రేయస్కరం కాదని తెలిపారు. కాకా విద్యార్థినులు పాఠశాలకు కళాశాలకు వెళ్లేప్పుడు రహదారిపై వారికి అండగా వసతి గృహాల అధికారులు వెళ్లాలని సూచించారు ఈ సందర్భంగా వారికి అందజేస్తున్న ఆహార పదార్థాలను వంటశాలలకు వెళ్లి తనిఖీ చేశారు. ఆరోగ్యానికి సంబంధించి వైద్య సదుపాయం ఏ విధంగా అందుతున్నది అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాలికల వసతి గృహాలలో రక్షణకు సంబంధించి తీసుకుంటున్న చర్యలను కూడా అడిగి తెలుసుకున్నారు వసతి గృహాలలో విద్యార్థులు సంబంధించి అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి పైకి సమాచారం పంపనున్నట్లు జడ్జి బాబు నాయక్ చెప్పారు. తరచూ వసతి గృహాలను సందర్శించడం జరుగుతుందని ఈ సందర్భంగా జడ్జి చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ న్యాయవాదులు నరహరిశెట్టి ఈశ్వరరావు చిట్టిప్రోలు ప్రసాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సనక రఘురాం ప్రసాద్ న్యాయవాది దామెర్ల నాగరాజు పాల్గొన్నారు.

......

షేర్ మొహమ్మద్ పేట గ్రామంలో..

# ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘరానా మోసం

**జగ్గయ్యపేట మేజర్ న్యూస్ :** షేర్ మొహమ్మద్ పేట గ్రామంలో జరిగిన ఘరానా మోసం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చదువురాని పొలం యజమాని అయిన షేక్ ముస్తఫాని నమ్మించి 40 సెంట్లు పొలాన్ని రియల్ ఎస్టేట్ మీడియేటర్ సయ్యద్ నాగులు మీరా తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. సంవత్సరం క్రితం రియలస్టేట్ మీడియేటర్ సయ్యద్ నాగులు ద్వారా షేర్ మొహమ్మద్ పేట గ్రామానికి చెందిన చిట్టిప్రోలు సుధాకర్ కి 23-8-2023న ఎకరం పొలాన్ని 25 లక్షలకు షేక్ ముస్తఫా అమ్మి నాడు. ఇదే అదునుగా భావించి చిట్టిప్రోలు సుధాకర్ కి పొలాన్ని రిజిస్ట్రేషన్ చేయించే టైమ్ లో చిట్టిప్రోలు సుధాకర్ దస్తవేజులతో పాటు సయ్యద్ నాగులు మీరా దస్తావేజులు కూడా పెట్టి మీడియేటర్ సయ్యద్ నాగులు మీరా 23-8-202న తన పేరమీద 38సెంట్లు రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. షేక్ ముస్తఫాకి చదువు రాకపోవడంతో ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ సంతకం పెట్టించుకొని ఈమోసానికి పాల్పడ్డారు. షేక్ ముస్తఫాకి రైతు బంధు పడటం లేదని బ్యాంకు వారిని వెళ్లి అడుగగా వారు అడంగుల 1బి తెచ్చుకోమనడంతో మీసేవాలో అడంగుల 1బి తీసుకోగా షేక్ నాగులు పేరు ఉండటంతో అవాక్కయిన షేక్ ముస్తఫా. చిట్టిప్రోలు సుధాకర్ కి ఎకరం పోలం రిజిస్ట్రేషన్ చేసేటప్పుడు దాంట్లో 40 సెంట్లకు కూడా షేక్ నాగులు పేరు మీద దొంగ కాగితాలు పెట్టి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని బాధితులు వాపోతున్నారు. నాకు చదువు రాదని తెలిసి కావాలనే చిట్టిప్రోలు సుధాకర్, సయ్యద్ నాగులు లు మమ్మల్ని మోసం చేసారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. నాపొలం నాకు ఇప్పించాలని, ఇప్పించచకపోతే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని బాధితులు తెలిపారు.

# క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలు అందించాలి

**రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** క్షేత్రస్థాయిలో ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు కృషి చేయాలని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సచివాలయ ఉద్యోగులను ఆదేశించారు. ఆదివారం మధ్యాహ్నం నగరంలోని మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద నగరపాలక సంస్థ పరిధిలోని సచివాలయ అడ్మిన్ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పింఛన్ల పంపిణీలో సచివాలయ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమైందని, పింఛన్ల పంపిణీ సజావుగా సాగేందుకు వారు ఎంతో కృషి చేస్తున్నారని మంత్రి అభినందించారు. సచివాలయానికి అడ్మిన్ నాయకుడు లాంటివాడని, సచివాలయంలోని మిగిలిన సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ బందరు అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. బందరును ఒక ఆదర్శ నగరంగా తీర్చిదిద్దడానికి నా బంగారు బందరు కార్యక్రమంతో శ్రీకారం చుట్టామని, నగరంలోని ప్రతి డివిజన్ ను స్వచ్ఛ డివిజన్‌గా తయారు చేయడానికి ప్రణాళిక బద్ధంగా పనిచేస్తున్నామని, ఆ దిశగా సచివాలయ ఉద్యోగులు పనిచేస్తూ అభివృద్ధికి కృషి చేయాలని సూచిం చారు. ప్రతి సచివాలయ ఉద్యోగి వారి పరిధిలోని సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని, అందుకు ప్రతిరోజు వారు క్షేత్రస్థాయిలో సంద్శించి ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని మంత్రి సూచించారు. సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు, అంగన్వాడి, మున్సిపాలిటీ పాఠశాలలకు మర మ్మతులు చేపట్టడానికి అవసరమైన నిధులను సమకూరుస్తామన్నారు. ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైందని, దానిని సద్వినియోగం చేసుకునే విధంగా పట్టభద్రులకు ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్పర్సన్ గొర్రెపాటి గోపీచంద్, కూటమి నాయకులు బండి రామకృష్ణ, ఇలియాజ్ బాషా, పల్లపాటి సుబ్రహ్మణ్యం, తలారి సోమశేఖర్, పలువురు కార్పొరేటర్లు, సచివాలయ అడ్మిన్లు తదితరులు పాల్గొన్నారు.







## ఎమ్మెల్యే వసంతని కలిసిన ఇబ్రహీంపట్నం ఎస్సై జి.విజయలక్ష్మి

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఇబ్రహీంపట్నం సబ్ ఇన్స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జి.విజ యలక్ష్మి మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదుని విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెను కృష్ణప్రసాదు అభినందించి, శుభాకాంక్షలు తెలిపా రు. శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ, శాంతి భద్రతల పరిరక్ష ణకు చర్యలు తీసుకోవాలని ఎస్సై కి సూచించారు.



## ఆర్యవైశ్య సంఘం కోడూరు నూతన కార్యవర్గ ఎన్నిక

**కోడూరు, మేజర్ న్యూస్ :** ఆదివారం కోడూరు మండల ఆర్యవైశ్య సంఘంలోని వివిధ విభాగా లకు కార్యవర్గాన్ని ప్రకటించడం జరిగింది. కోడూ రులోని శ్రీ దానాశక్తి ఆర్యవైశ్య ప్రార్ధన మందిరం లో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అన్నం శ్రీనివాసు ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కృష్ణా జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సన్నిధి నాగ శ్రీనివాసు హాజరయ్యారు. కోడూరు మండల ఆర్య వైశ్య సంఘం నూతన కార్యవర్గ సభ్యుల వివరా లు జూపూడి సుభాష్ చంద్రబోస్, అధ్యక్షులు బూరగడ్డ బోస్, ప్రధాన కార్యదర్శి ఊర ధన వెంకట నాగేంద్రరావు(మాస్టర్), కోశాధికారి ఆర్య వైశ్య సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలిగా జూపూడి రంగాదేవి ఎన్నికయ్యారు. వాసవి సేవా దళ్ కార్యవర్గ వివరాలు. వాసవి సేవాదళ్ కన్వీ నర్‌గా అద్దేపల్లి సత్యనారాయణ(సహారా బుజ్జి) కో-కన్వీనర్- అన్నవరపు మల్లికార్జున రావు(హో టల్ బుజ్జి) కో-ఆర్డినేటర్:- దేసు మల్లికార్జున రావు నియమింపబడ్డారు. ఆర్యవైశ్య యువజన సంఘం కార్యవర్గ వివరాలు బుద్ధా శ్రీనివాస అధ్య క్షులు అద్దేపల్లి జగన్, ప్రధాన కార్యదర్శి యెందురి సాంబశివరావు, కోశాధికారిపై కార్యవర్గాలకు గౌ రవ సలహాదారులుగా అన్నం శివరామకృష్ణ, అద్దే పల్లి బలచంద్ నియమింపబడ్డారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి వేముల శ్రీనివాస్, మాడిశెట్టి శివప్రసాద్, కులవర్తి నటరాజ శేఖర్,మండల ఆర్యవైశ్య సంఘం కోశా ధికారి అద్దేపల్లి బాలచంద్, వాసవి క్లబ్ వ్యవస్థా పక అధ్యక్షులు బురగడ్డ హరినాథ్ బాబు, వాసవి క్లబ్ అధ్యక్షుడు కోడూరు వెంకట సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి అర్వపల్లి శివరామ ప్రసాద్, కోశాధికారి మామిడి జానకిరాం, కోడూరు రంగ, దేసు ప్రసాద్, అన్నం శ్రీధర్, అద్దేపల్లి గంగాధర్, అన్నం ఫణి, బురగడ్డ రమణ,దేసు ప్రసాద్ తదితర ఆర్యవైశ్య సభ్యులు పాల్గొన్నారు.

## టొయోటా నుంచి గ్లాంజా ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్




**గుంటూరు , మేజర్ న్యూస్ :** పండుగ స్ఫూర్తిని మరింత పెంచు తూ, టొయోటా కిర్లోస్క ర్ మోటార్, టొయోటా గ్లాంజా యొక్క 'ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్'ను పరిచయం చేస్తున్నట్లు ప్రకటించింది. కస్టమర్లు ఇప్పుడు ప్రత్యేకమైన డీలర్ ఫిట్టెడ్ టొయో టాజెన్యూన్ యాక్సెసరీ (టిజిఎ) ప్యాకేజీలను ఆస్వాదించవచ్చు, ఈ పండుగ కాలంలో గ్లాన్జా యొక్క మెరుగైన శైలి, పనితీరు, సౌలభ్యంతో వారి డ్రైవింగ్ అనుభవాన్ని మెరుగుపరచడానికి రూపొందించబడింది. అధునాతన సాంకేతికత, సొగసైన డిజైన్, అధిక ఇంధన సామర్థ్యం కలిగిన పరిమిత ఎడిషన్ టొయోటా గ్లాన్జా రూ.20,567 విలువైన 13 ప్రత్యేకమైన టిజిఎ ప్యాకేజీతో వస్తుంది.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్:** ప్రతీ సోమవారం పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో నిర్వహించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని ఈనెల 21వ తేదీ పోలీసు అమరవీరుల సంస్మరణ దినం నేపథ్యంలో అధికారులు, సిబ్బంది బందోబస్త్ విధులలో ఉన్నందున ది 21.10.2024 తేదీ సోమవారం పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో నిర్వహించు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని రద్దు చేశారు. కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

## గ్రామాలలో రహదారుల అభివృద్ధికి పెద్దపీట



**బంటుమిల్లి మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని పెడన నియోజకవర్గం ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. పల్లె-పండుగ కార్యక్రమంలో భాగం గా ఆదివారం బంటుమిల్లి మండలంలో కొర్లపాడు, అర్తమూరు గ్రామాల్లో అంతర్గత పలు సి.సి రోడ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో జరిగిన పల్లె పండుగ సభల్లో ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లా డుతూ గత ఐదేళ్ల పాటు రాక్షస పాలన చూసిన ప్రజలు నేడు కూటమి ప్రభుత్వ ప్రజాపాలన చూస్తున్నారాన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కష్టపడతానని పేర్కొన్నారు. రానున్న ఐదేళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలను పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం, రోడ్ల అభివృద్ధిపై దృష్టి పెడ తానని పేర్కొన్నారు. రాష్ట్రంలో కుప్ప కూలిన వ్యవస్థలను గాడిలో పెడుతూ రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిరం తరం పనిచేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహాకూటమి నా యకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సామినేనికి పూజారి రాజేష్ శుభాకాంక్షలు



**నందిగామ, అక్టోబర్ 20, మేజర్ న్యూస్:** జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభానుకు నందిగామ నియోజకవర్గ జన సైనికులు పూజారి రాజేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పూజారి రాజేష్ మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గం తరపున సామినేని ఉదయభాను వారిని జనసేన పార్టీలోకి సాదరంగా స్వాగతం పలుకుతున్నామని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో జనసేన పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని అన్నారు. సామినేని ఉదయభాను వారిని ఈతరం నాయకులు దివంగత నేత వంగవీ టి మోహనరంగా వారి ఆత్మగా భావిస్తామని, ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీకి ఒక దిక్సూచి లాగా సామినేని ఉదయభాను ఉంటారని భావిస్తున్నామని జనసేన పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా రాబోయే రోజులలో జనసేన పార్టీ అభివృద్ధికి, ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ తన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నందిగామ నియోజ కవర్గ జనసైనికులు,యువత ఉదయభాను వారిని శాలువాతో సత్కరించారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు రుణపడి ఉంటాం

**దేవుడులా గుడివాడ ప్రజల నీటి కష్టాలపై స్పందించారు**

**రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం, డిప్యూటీ సీఎం పోటీపడి పనిచేస్తున్నారు**

**రూ.3.27 కోట్ల నిధులతో ఫిల్టర్ బెడ్ల మరమ్మత్తుల పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**ఎమ్మెల్యేతో కలిసి సెల్ఫీ వీడియో ద్వారా డిప్యూటీ సీఎంకు ధన్యవాదాలు చెప్పిన ప్రజలు**





**నందివాడ, మేజర్ న్యూస్:** ఇది మంచి ప్రభుత్వం అనడానికి ఎన్నో నిదర్శనాలు ప్రత్యక్షంగా కనిపిస్తున్నాయని రాష్ట్ర అభివృద్ధి,ప్రజల మంచి కోసం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పోటీపడి పనిచేస్తున్నారు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో గుడివాడ నియోజకవర్గంలోని 43 గ్రామాల్లో ఫిల్టర్ బెడ్ల మరమ్మతులకు నిదులు మంజూరయ్యాయి. నందివాడ మండలంలోని అంబేద్కర్ నగర్, నందివాడ, జొన్నపాడు, గండేపూడి, పోణుకుమాడుగ్రామాల్లో.... ఫిల్టర్ బెడ్ల మరమ్మత్తు పనులకు ఆదివారం ఉదయం ఎమ్మెల్యే రాము శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నందివాడ గ్రామంలో ఎమ్మెల్యే రాముతో కలిసి సెల్ఫీ వీడియో ద్వారా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడాతూ నియోజకవర్గంలోని 43 గ్రామాల్లో ఫిల్టర్ బెడ్ల మరమ్మతులకు డిఎంఎఫ్ నిధులు రూ.91లక్షలు జిల్లా పరిషత్ నిధులు రూ.1.36 కోట్లు రూపాయలు మంజూరయ్యాయని మరో కోటి రూపాయల ప్రభుత్వ నిధులు మంజూరు కానున్నాయని రాము వెల్లడించారు. కంకిపాడు పల్లె పండగ కార్యక్రమంలో గుడివాడ నియోజకవర్గ ప్రజల త్రాగునీటి కష్టాలను పవన్ కళ్యాణ్ దృష్టికి ప్రత్యక్షంగా తీసుకెళ్లగా నేను గుడివాడ వచ్చేసరికి సమస్య పరిష్కారానికి ఆర్డర్స్ వచ్చాయని రాము వివరించారు. కేవలం ఐదు రోజుల్లోనే నీటి నాణ్యత పరీక్షలు పూర్తిచేసి ఫిల్టర్ బెడ్ల మరమ్మతులకు నిధులు మంజూరు కావడం సంతోషకరమని నందివాడ, గుడివాడ రూరల్ మండలం, గుడ్లవల్లేరు మండలాల పరిధిలోని 43గ్రామాల్లో ఫిల్టర్ బెడ్ల మరమ్మత్తుల పనులు ప్రారంభం అయ్యాయని రాము వివరించారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం చంద్రబాబుతో పోటీ పడుతూ పవన్ కళ్యాణ్ కష్టపడుతున్నారని ఆయన కొనియాడారు.పవన్ కళ్యాణ్ దేవుడిలా స్పందించి గుడివాడ నియోజకవర్గ ప్రజల నీటి కష్టాలను పరిష్కరించినందుకు గుడివాడ నియోజకవర్గం ఎమ్మెల్యేగా రుణపడి ఉంటామన్నారు. రికార్డు స్థాయి మెజారిటీతో గెలిపించిన గుడివాడ ప్రజలకు మంచి చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నానని రాము తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, ఎం.పి.డి.ఓ మల్లీశ్వరి,మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, పార్టీ నాయకులు చాట్రగడ్డ రవి, ఏసుపాదం, సర్పంచ్ రాధాకృష్ణ, యార్లగడ్డ రవి,ఉప్పల వెంకటేశ్వరరావు, సింగవరపు ప్రభాకర్, సుబ్రహ్మణ్యం, తమిరిశ టిడిపి నాయకులు తోట నాగరాజు, పిల్ల సాల్మన్ రాజు,మద్దాల కరుణాకర రావు, తోట వెంకటేశ్వరరావు, అర్జునరావు,కంచర్ల సుధాకర్, ఇస్సాకు, ఎల్వీఆర్, తోట రవి, నందివాడ టిడిపి నాయకులు వేములపల్లి వెంకటేశ్వర కోదండ రామయ్య, దారం శ్రీనివాసరావు, సీతయ్య, రాధాకృష్ణ, నెరుసు నాగరాజు, మందపాటి నాగరాజు గండి సత్యనారాయణ, వీర్ల శివ, ఏడుకొండలు, జొన్నపాడు గ్రామ టిడిపి నాయకులు మలిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,కొల్లారెడ్డి అంజిరెడ్డి,కొల్లారెడ్డి బాబి, గూడపాటి వెంకటేశ్వరరావు,మల్లారెడ్డి రాఘవరెడ్డి, రవిబాబు,బొడ్డు సుబ్బయ్య,రేమల్లి సురేష్, దేశమాల శేఖర్,మేకల నాగరాజు, పొణుకుమాడు గ్రామ టిడిపి నాయకులు మరడాని శ్రీను,సింహాచలం, రవికిరణ్,బండి సురేష్, దాసరి హరికృష్ణ, ఘంటసాల మారయ్య, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.







## రచయితల మహాసభకు బుద్ధప్రసాద్‌ను ఆహ్వానం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** తెలుగు భాషా వైభవం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న అవనిగడ్డ ఎంఎల్ఏ మండలి బుద్ధప్రసాద్‌ను 2025 జనవరిలో జరిగే వైఎస్ఆర్ కడప జిల్లా రచయితల మహాసభలకు ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు తెలిపారు. ఆదివారం కడపలో పర్యటిస్తున్న బుద్ధప్రసాద్ ను వైఎస్ఆర్ కడప జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లి కార్జునరెడ్డి, ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రమణ్యం మర్యాద పూర్వకంగా కలిసి వైయస్సార్ జిల్లా రచయితల మహాసభలకు ఆహ్వానించినారు. తెలుగు భాషకు నిరంతర సాహితీ సేవ చేస్తున్న మండలి బుద్ధ ప్రసాద్ ను దుశ్శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సంఘం గౌరవ సలహా దారులు అలపర్తి పిచ్చయ్య చౌదరి, కోశాధికారి డాక్టర్ కొప్పోలు, రెడ్డి శేఖర్ రెడ్డి, సభ్యులు డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి పాల్గొన్నారు.

## కడప దర్గా దర్శించుకున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

నవ్యాంధ్ర తొలి ఉప సభాపతి, అవనిగడ్డ శాసనసభ్యులుమండలి బుద్ధప్రసాద్ కడప అమీన్ పీర్ దర్గాను దర్శించుకున్నారు. ఆదివారం వైఎస్ఆర్ కడప జిల్లా కడప పర్యటనలో ఉన్న బుద్ధప్రసాద్ అమీన్ పీర్ దర్గాను దర్శించుకుని చాదర్ సమర్పించారు. దర్గా పెద్దలు ఆయనకు స్వాగతం పలికి సత్కరించారు. అమీన్ పీర్ దర్గాలో ప్రధాన మదార్ ను దర్శించుకుని చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.

# పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

**రూ. 5 లక్షల విలువైన యూనిఫారం దుస్తులను పంపిణీ చేసిన మంత్రి కొల్లు రవీంద్ర**





**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** రోజువారి విధులు సక్రమంగా నిర్వర్తించడమే కాకుండా ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా ఇటీవల కురిసిన వర్షాలు, సంభవించిన వరదల్లో మచిలీపట్నం మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులు అందించిన సేవలు వెలకట్టలేనివని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఇటీవల విజయవాడ వరదల్లో మచిలీపట్నం నుంచి వెళ్లి వరద బాధితులకు విశేష సేవలు అందించిన 250 మంది పారిశుధ్య కార్మికులకు ఆదివారం ఉదయం మచిలీపట్నం నగరంలోని పంపులు చెరువు ఆవరణలో రూ.5 లక్షల విలువైన యూనిఫారం దుస్తులను మంత్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం కాలువ గట్టులను బలోపేతం చేయకపోవడంతో భారీ వర్షాలు, వరదలకు ఇబ్రహీంపట్నం వద్ద బుడమేరుకు భారీ గండ్లు పడి విజయవాడ నగరంలోని సింగ్ నగర్ వంటి ప్రాంతాలను వరదలు ముంచెత్తాయన్నారు.ఆ సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 10 రోజులకు పైగా విజయవాడ కలెక్టర్ లోనే ఉండి అధికార యంత్రాంగంతో పాటు ప్రజా ప్రతినిధులను అప్రమత్తం చేసి ప్రమాద నివారణ చర్యలను చేపట్టిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ క్రమంలో విజయవాడలోని వరద బాధితులకు సేవలను అందించేందుకు మచిలీపట్నం నగరం నుంచి 250 మందికి పైగా పారిశుధ్య కార్మికులు తరలి వెళ్లి బాధితులకు విశేష సేవలందించారని మంత్రి అభినందించారు. వారి సేవలకు గుర్తింపుగా ఈ యూనిఫారంలే కాకుండా తన వంతుగా ప్రతి ఒక్కరికీ నాణ్యమైన పాదరక్షకులు త్వరలో అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసం కోసం ఇప్పటికే వైద్య శిబిరాలు నిర్వహించామని, రానున్న రోజుల్లో మరిన్ని నిర్వహించి వారి ఆరోగ్యాన్ని కాపాడతామని హామీ ఇచ్చారు.అదేవిధంగా మచిలీపట్నం నుంచి విజయవాడకు బోట్లు, పడవలు తరలించి వాటి ద్వారా వరద బాధితులకు ఆహారం, ఔషధాలు అందించి మచిలీపట్నం తరపున విశేష సేవలు అందించి బాధితులకు అండగా నిలిచిన సందర్భాన్ని మంత్రి గుర్తు చేశారు. మచిలీపట్నం మున్సిపాలిటీ దేశంలోనే రెండవదని, అలాంటి పురాతనమైన, విశిష్టత కలిగిన నగరాన్ని నా బంగారు బందరు కోసం శ్రమదానం కార్యక్రమంతో స్వచ్ఛ బందరుగా, ఆదర్శ నగరంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని మంత్రి కోరారు. మచిలీపట్నం నగరం డంపింగ్ యార్డులో లక్ష టన్నులకు పైగా చెత్త పేరుకుపోయిందని, రానున్న మూడు నుంచి 6 నెలల్లో ప్రత్యేకంగా కేటాయించిన నిధులతో తరలింపుకు చర్యలు తీసుకున్నామన్నారు. రానున్న రోజుల్లో నగరానికి చెత్త సమస్య లేకుండా తడి పొడి చెత్తగా వేరుచేసి సేకరించే విధంగా సమర్థవంతమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదే స్థలంలో ఒక సుందరమైన పార్కును నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, స్థానిక నాయకులు మాదివాడ రాము, వెంకట్రావు, నాగబాబు, కార్పొరేటర్లు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేనలో చేరిన నాయకులు కండువా కప్పి ఆహ్వానం





**పవన్ కళ్యాణ్ గ్రామ స్థాయిలో సమస్యలకు పరిష్కారం**

**నిస్వార్థ నాయకుని పార్టీలో పనిచేయడం ఆనందంగా ఉంది**

**జనసేనని క్షేత్ర స్థాయిలో ప్రజలలోకి తీసుకువెళ్లాలని పిలుపు**

**జనసేన జెండా ఆవిష్కరణలో ఉదయభాను, రమాదేవి**

**నందిగామ, అక్టోబర్ 20, మేజర్ న్యూస్ :** జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను నందిగామ మండలం, అంబారుపేట గ్రామంలో గల శ్రీ సత్యమ్మ తల్లి దేవస్థానం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అంబారుపేట గ్రామ జనసైనికులు ఏర్పాటు చేసిన జెండా దిమ్మను జనసేన రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలిశెట్టి శ్రీకాంత్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండలి రాజేష్, నందిగామ నియోజకవర్గ ఇంచార్జ్ తంబళ్ళపల్లి రమాదేవి తో కలిసి ఆవిష్కరించి జనసేన జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా అంబారుపేట గ్రామ నాయకులు యర్రబడి సురేష్,గుడివాడ సాంబశివరావు, బెల్లంకొండ కొండ,యర్రబడి.గోపి సూరపల్లి.మధు తదితరులను సాదరంగా ఆహ్వానించి జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సామినేని ఉదయ భాను మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష భాధ్యతలు తీసుకున్న తరువాత మొదటి కార్యక్రమం అని, అంబారుపేట గ్రామంలో గల శ్రీ సత్యమ్మ తల్లి ఆశీస్సులతో మనకు మంచి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జనసేన పార్టీ స్థాపించిన జనసేన అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వంలో గ్రామ పంచాయితీలలో ఉన్న దీర్ఘకాలిక సమస్యలపై దృష్టి కేంద్రీకరించి వాటిని పరిష్కరించేందుకు రూ. 4500 కోట్లు ఒకేసారి 13326 గ్రామ పంచాయితీలకు మంజూరు చేసి నిర్ణీత కాలంలో వాటిని పూర్తి చేయాలని ధృడ సంకల్పంతో ఉన్నారని, గ్రామ స్థాయిలో ప్రజాహిత సమస్యలకు సత్వర పరిష్కారం చూపుతున్నారని కొనియాడారు. పవన్ కళ్యాణ్ నిబద్దత, నిజాయితీ తో పని చేస్తున్నారని అందుకే కూటమి ప్రభుత్వంలో తన మార్కు చూపిస్తున్నారు అని, ఆయన పార్టీ లో చేరి పార్టీ అభివృద్ధికి సహకరించడం ఆనందంగా ఉందని తెలిపారు.

జిల్లాలోని ప్రతి నియోజకవర్గం లో జనసేన పార్టీని క్షేత్ర స్థాయిలో బలపరచి జిల్లాలో పార్టీని తిరుగులేని శక్తిగా చేసేందుకు ప్రతి జనసైనికుడు కష్టపడాలని కార్యకర్తలను కోరారు. జనసేన పార్టీ సభ్యత్వం కొరకు త్వరలో జిల్లా కమిటీలను ఏర్పాటు చేసి జనసేన సభ్యత్వాల నమోదు కార్యక్రమం చేపడతామని, 5 లక్షల ప్రమాద భీమా ఈ సభ్యత్వానికి వర్తిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన అంబారుపేట గ్రామ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలిశెట్టి శ్రీకాంత్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండలి రాజేష్, నందిగామ నియోజకవర్గ ఇంచార్జ్ తంబళ్ళపల్లి రమాదేవి,నందిగామ టౌన్ పార్టీ అధ్యక్షులు తాటి శివకృష్ణ రామకృష్ణ, పుప్పల భారత్, నాగేంద్ర, సాయి, నందిగామ మండల, గ్రామ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుగ్గిళ్ల శ్రీను కుటుంబానికి జగన్ రూ.2లక్షల ఆర్థిక సాయం

**వైసీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్**

**బాధిత కుటుంబానికి కొండంత అండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ**

**నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు**

**జగ్గయ్యపేట మేజర్ న్యూస్:** ఇటీవల కాలంలో జగ్గయ్యపేట పట్టణం మిట్టగూడెం నాగవయ్య బజారులో టీడీపీ నాయకుల వేధింపులు, దౌర్జన్యాలకు గురైన గుగ్గిళ్ల శ్రీను, ఆత్మహత్య చేసుకున్న నేపథ్యంలో వారి కుటుంబ సభ్యులకు అండగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున మన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రూ.2 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు, బ్యాంకు చెక్కును ఆదివారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా


HDFC BANK
Imperia
17102024
DDMMYYYY
RTGS / NEFT IFSC : HDFC0002413
Pay Guggilla Govindamma Or Bearer
Rupees Two Lakhs only
₹ 2,00,000/-
99999123452345
For YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY
Authorised Signatories
⑈000839⑈ 520240005⑆ 016721⑈ 29

అధ్యక్షులు దేవినేని అవినాష్, నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ (చిన్న) చేతుల మీదుగా బ్యాంకు చెక్కును బాధిత కుటుంబానికి అందజేసారు. ఈ సందర్భంగా తన్నీరు మాట్లాడుతూ మాట్లాడుతూ కార్యకర్తకి అండగా ఉండటంలో జగన్మోహన్ రెడ్డికి సాటిలేదని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకి వెన్నుదండుగా ఉంటుందని, దాడులకి ప్రతి దాడులకి ఎందాకైనా పోరాటం చేస్తామని, శీను చనిపోయిన వారం వ్యవధిలోనే కుటుంబానికి తక్షణం ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని, కొత్తగా ఏర్పాటు చేసిన స్తంభాన్ని అధికారులతో మాట్లాడి వారం రోజులు వ్యవధిలో తొలగించడం జరిగిందని, ఇది వైఎస్ఆర్ పోరాట విజయమని, అలాగే నియోజవర్గంలోని గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పార్టీని బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా దేవినేని అవినాష్ మాట్లాడుతూ సామాన్య



కుటుంబంలో రెక్కాడితే డొక్కాడని మా పార్టీ కార్యకర్త అయిన శీను స్థానిక టిడిపి నాయకులు వేధింపుల వల్ల ఆత్మహత్య గురై చనిపోవడం జరిగిందని, చనిపోయిన విషయాన్ని నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు, పార్టీ నాయకులు నా దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే మా పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి కి తెలియజేసి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగిందని, తెలియజేస్తారు. అనంతరం గుగ్గిళ్ల శీను కుటుంబ సభ్యులు మాట్లాడుతూ స్తంభాన్ని ఏర్పాటు చేయడంతో శ్రీను మన స్థాపంతో మృతిచెందారన్నారు. మృతుడి తల్లిని కూడా దుర్భాషలాడి దౌర్జన్యం చేశారన్నారు. టీడీపీ నాయకుల అరాచకానికి ఈ ఘటనే నిదర్శమని మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి ఇంతటి సహాయం అందించడం పట్ల ఎప్పటికీ రుణపడి ఉంటామని, వారికి కృతజ్ఞతలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ హఫీజున్నీసా – ఫిరోజ్ ఖాన్, మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్ వట్టేం మనోహర్, పెనుగంచిప్రోలు ఎంపీపీ మార్కపుడి గాంధీ, వత్సవాయి ఎంపీపీ రమాదేవి, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థాన డైరెక్టర్ నంబూరి రవి, సర్పంచ్ పాపినేని వెంకటేశ్వరరావు, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు మల్లేశ్వరరావు, మాజీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామీలు, వర్క్ బోర్డ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జుబేరు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి బద్దూ నాయక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిరాజ్ చాపల వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ నరసింహారెడ్డి, పెద్దమోదుపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు నాగరాజు, అన్నా బత్తుల శీనువాస్, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు చింతకుంట్ల వెంకటరెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో వివిధ అనుబంధా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## అన్నపూర్ణ సేవా సమితి 10వ వార్షికోత్సవం వేడుకలో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

**జగ్గయ్యపేట మేజర్ న్యూస్ :** జగ్గయ్యపేట పట్టణం శ్రీ వాసవి కన్యకా పర మేశ్వరి కళ్యాణ మండపంలో అన్నపూర్ణ సేవా సమితి వ్యవస్థాపకులు మ హంకాళి జయప్రకాష్ ఆధ్వర్యంలో అన్నపూర్ణ సేవా సమితి 10వ వార్షికో త్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గురాదామ్ వ్యవస్థాపకులు, గెంటేల వెంకటరమణ జగ్గయ్యపేట, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ సేవా సమితి కుటుంబ సభ్యులు,పట్టణ పుర ప్రముఖులు, అన్నపూర్ణ సేవా సమితి మిత్ర బృందం వారు పాల్గొన్నారు.

## దావోజీపాలెంలో ఉచిత నేత్ర వైద్య సేవలు



**పెడన మేజర్ న్యూస్:** మండల పరిధి దావోజిపాలెం గ్రామంలో ఆదివారం శ్రీ విజయ అమలేశ్వరి దేవి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో సుమారు 700 మందికి వైద్యులు సేవలు అందించడం జరిగిందని ఆ దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడు అంకెం శ్రీనివాస్తెలిపారు. ఈ మేరకు విజయవాడ పడమటకు చెందిన అశ్విని ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వారు ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం తో పాటు అవసరమైన 100 మందికి ఆపరేషన్లు చేయనున్నామని తెలిపారు. 350 మందికి కళ్ళజోళ్ళుకూడా అందించనున్నారు. విజయవాడ చైతన్య కంటి ఆసుపత్రి కి చెందిన ప్రముఖ వైద్యులు అంకెం శ్రీనివాస్,గీతా శ్రీనివాస్, చైతన్య, అరవింద్,నిఖిల, మీనాక్షి, ఈ శిబిరంలో ఉచిత వైద్య సేవలు అందించారు. అలాగే 650 మందికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అశ్విని ఫౌండేషన్ సభ్యులు పి రాజశేఖర్ పడాల రమేష్ సలీం బాబు సహకారంతో ఈ సేవలను అందించారు. అలాగే నూజివీడు త్రిబుల్ ఐటీ విద్యార్థులు హెల్పింగ్ హాండ్స్ సంస్థ వారు కూడా తమ వంతు సహకారం అందించారు. శ్రీ విజయ అమలేశ్వరి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడు అంకెం శ్రీనివాసరావు శిబిరాన్ని పర్యవేక్షించారు.

## చందర్లపాడులో ఎమ్మెల్యే సౌమ్య ప్రజాదర్బార్



**చందర్లపాడు, అక్టోబర్ 20, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చేపట్టిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆదివారం నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండలం కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలు సౌమ్యని స్వయంగా కలిసి తమ సమస్యలను విన్నవించారు. ఆర్థిక సాయం, పెన్షన్ మంజూరు, ఉద్యోగ అవకాశం ఇప్పించాలంటూ వినతిపత్రాలు అందజేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఆమెకు విన్నవించుకున్నారు. ఆయా విజ్ఞాపన పత్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలను ఎమ్మెల్యే కలిసి ఫొటోలు, సెల్ఫీలు దిగారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.





## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ అడిషనల్ కమిషనర్

**మోపిదేవి మేజర్ న్యూస్ :** మోపిదేవి గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ తెనాలి చంద్రకుమార్ ఆలయ అధికారులు, ఆలయ పండితులు, అర్చక స్వాములు ఘన స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోసి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీ స్వామి వారిని దర్శించుకునగా, ఆలయ అర్చకులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెనాలి చంద్రకుమార్‌ని చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల డిప్యూటీ కమిషనర్, కార్య నిర్వహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాద రావు,ఆలయ సూపర్డెంట్ బొప్పన సత్యనారాయణ, ఆలయ సిబ్బంది, వేద పండితులు, అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో సత్కరించి ప్రసాదాలను అందించారు.

## చిన్నారి సహస్రను కుటుంబ సభ్యులతో కలిసి ఆశీర్వదించిన బండే



**కోడూరు, మేజర్ న్యూస్ :** కోడూరు మండలం హరిపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు తాతా పోతురాజు మనవరాలు సహస్ర మొదటి పుట్టినరోజు సందర్భంగా చిన్నారి సహస్ర కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించిన కోడూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి సభ్యుడు బండే శ్రీనివాసరావు. వారి బండే అరుణ, కుమార్తె జోత్స్న అల్లుడు కూరపాటి చంద్రశేఖర్. కుమారుడు బండే చరణ్ తేజ. వీరితోపాటు గోగినేని సోమశేఖర రావు, పిల్లి మల్లికార్జున రావు, జనసేన నాయకులు బచ్చు వెంకటేష్, దామెర్ల నారాయణ, కూరపాటి చంద్రశేఖర్, మేడ శివాజీ,పూత బోయిన శ్రీనివాసరావు, మద్దూరి కాంతారావు, గుడిసేవ సూర్యనారాయణ, వేములపల్లి శ్రీకృష్ణ, మహమ్మద్ ఇమ్రాన్, గాదె అనిల్, ఆరేపల్లి లక్ష్మీనారాయణ, బొలిశెట్టి శ్రీనివాసరావు, కాగిత ప్రసాద్, బచ్చు పూర్ణచంద్రరావు, బడే రాజబాబు,అప్పికట్ల రవీంద్రబాబు, చింతల రమేష్, రాసంశెట్టి నాగరాజు,బొడ్డు వెంకన్న, కోటరత్నరావు, బండే వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని చిన్నారి సహస్రకు పుట్టినరోజుశుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు.

## దేవాలయాలలో ఎమ్మెల్యే రాజా ప్రత్యేక పూజలు



**పామర్రు అక్టోబర్ 20 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గ పరిధిలోని పెదపారుపూడి మండలంలో వివిధ గ్రామాల్లో స్థానిక శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా దేవాలయాలలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మండల పరిధిలోని యలమర్రు గ్రామంలో జరుగుతున్న అంకమ్మ తల్లి గుడి సంబరాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు ప్రత్యేకంగా స్వాగతం పలికి పూజలు నిర్వహింపజేశారు. అలాగే భూషణగుళ్ళ గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఎమ్మెల్యే కుమార్ రాజాకు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమాలలో తెలుగుదేశం పార్టీ నాయకులు చలసాని రమేష్ చౌదరి (చంటి), సూరపనేని సత్యనారాయణ లతో పాటు పలువుర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండలంలో 41 రహదారులకు రూ.5.16కోట్లు మంజూరు



### వెలగలేరు 'పల్లెపండుగ'లో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడి

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండలంలోని వివిధ గ్రామాల్లో 10082 మీటర్ల పొడవునా 41 రహదారుల నిర్మాణానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుంచి రూ.5.16 కోట్లు మంజూరు చేసినట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. వెలగలేరు గ్రామంలో ఆదివారం నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో శాసనసభ్యులు కృష్ణప్రసాదు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీసీ రహదారుల నిర్మాణానికి భూమి పూజ చేశారు. శాసనసభ్యులు కృష్ణప్రసాదుతో పాటు మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహన్రావు (గాంధీ), ఎన్డీఏ మహాకూటమి నాయకులు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూమండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలో 1003 మీటర్ల పొడవునా 5 రహదారుల నిర్మాణానికి రూ.53 లక్షలు, వెల్లటూరులో 940 మీటర్ల పొడవునా 4 రహదారుల నిర్మాణానికి రూ.50 లక్షలు, కవులూరులో 960 మీటర్ల పొడవునా 3 రహదారుల నిర్మాణానికి రూ.44.5 లక్షలు, వెలగలేరులో 875 మీటర్ల పొడవునా 2 రహదారుల నిర్మాణానికి రూ.40 లక్షలు, కోడూరులో 610 మీటర్ల పొడవునా 3 రహదారుల నిర్మాణానికి రూ.29.5 లక్షలు, చెవుటూరులో 515 మీటర్ల పొడవునా 2 రహదారుల నిర్మాణానికి రూ.27.1 లక్షలు, ఆత్కూరులో 595 మీటర్ల పొడవునా 2 రహదారుల నిర్మాణానికి రూ.26.5లక్షలు, గంగినేనిపాలెంలో 472 మీటర్ల పొడవునా 1 రహదారి నిర్మాణానికి రూ.23 లక్షలు, కట్టుబడిపాలెంలో 277 మీటర్ల పొడవునా 2 రహదారుల నిర్మాణానికి రూ.20.5 లక్షలు, గడ్డమణుగులో 425 మీటర్ల పొడవునా 2 రహదారుల నిర్మాణానికి రూ.20 లక్షలు, చెరువు మాధవరంలో 400 మీటర్ల పొడవునా 2 రహదారుల నిర్మాణానికి రూ.20 లక్షలు, కుంటముక్కలలో 400 మీటర్ల పొడవునా 1 రహదారి నిర్మాణానికి రూ.20 లక్షలు, కందులపాడులో 265 మీటర్ల పొడవునా 2 రహదారుల నిర్మాణానికి రూ.19 లక్షలు, గుర్రాజుపాలెంలో 250 మీటర్ల పొడవునా 1 రహదారి నిర్మాణానికి రూ.18.75 లక్షలు, పినపాకలో 415 మీటర్ల పొడవునా 2 రహదారుల నిర్మాణానికి రూ.18.3 లక్షలు, వెంకటాపురంలో 240 మీటర్ల పొడవునా 1 రహదారి నిర్మాణానికి రూ.18 లక్షలు, తెల్లదేవరపాడులో 315 మీటర్ల పొడవునా 1 రహదారి నిర్మాణానికి రూ.15.75 లక్షలు, హావేలి ముత్యాలంపాడులో 350 మీటర్ల పొడవునా 1 రహదారి నిర్మాణానికి రూ.15 లక్షలు, దుగ్గిరాలపాడులో 240 మీటర్ల పొడవునా 1 రహదారి నిర్మాణానికి రూ.12 లక్షలు, చిననందిగామలో 205 మీటర్ల పొడవునా 1 రహదారి నిర్మాణానికి రూ.10.3 లక్షలు, మునగపాడులో 190 మీటర్ల పొడవునా 1 రహదారి నిర్మాణానికి రూ.9.5 లక్షలు, సున్నంపాడులో 140 మీటర్ల పొడవునా 1 రహదారి నిర్మాణానికి రూ.6 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వస్తున్న సీఎం చంద్రబాబుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ రూరల్ మండలంలో సీసీ రోడ్లకు రూ.2.51 కోట్లు మంజూరు

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** రూరల్ మండలంలో పలు గ్రామాల్లో రహదారుల అభివృద్ధికి జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి రూ.2.51 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. మండల పరిధిలోని రాయనపాడు గ్రామంలో శాసనసభ్యులు కృష్ణప్రసాదు ఆదివారం నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు.శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూరాయనపాడులో 530 మీటర్ల పొడవునా 2 రహదారుల నిర్మాణానికి రూ.60 లక్షలు,జక్కంపూడిలో 428 మీటర్ల పొడవునా 3 రహదారుల నిర్మాణానికి రూ.36.3 లక్షలు, షాబాదలో 85 మీటర్ల పొడవునా 1 రహదారి నిర్మాణానికి రూ.3.70 లక్షలు కొత్తూరు తాడేపల్లిలో 1527 మీటర్ల పొడవునా 5 రహదారుల నిర్మాణానికి రూ. 1.9 కోట్లు, పైడూరుపాడులో 758 మీటర్ల పొడవునా 2 రహదారుల నిర్మాణానికి రూ.42.80 లక్షలు మంజూరు చేశామన్నారు.రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో ఒకేసారి రహదారులు, వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలిపారు. మైలవరం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ), తదితరులు పాల్గొన్నారు.



# పల్లెలే దేశానికి పట్టు కొమ్మలు

### జి.కొండూరులో 'పల్లెపండుగ' సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేసిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** పల్లెలే దేశానికి పట్టు కొమ్మలు అనే ఆలోచనతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టారని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు.మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలో రూ.53 లక్షల వ్యయంతో 1003 మీటర్ల పొడవునా 5 సీసీ రహదారుల నిర్మాణానికి శాసనసభ్యులు కృష్ణప్రసాదు, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ) ఆదివారం భూమిపూజ చేశారు. పల్లె పండుగ అభివృద్ధి పనుల బోర్డు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూజి.కొండూరు మండలంలో సీసీ రహదారుల నిర్మాణానికి రూ.5 కోట్ల నిధులను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో అస్తవ్యస్తంగా మారిన ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించేందుకు సీఎం చంద్రబాబు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను ఒక్కొకటిగా అమలు చేసి ఎన్నికల హామీలను నెరవేరుస్తామన్నారు. సంపదను సృష్టించి సంక్షేమ పథకాలను అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున పరిశ్రమల ఏర్పాటుకు ఎర్రతివాచీ పరిచామన్నారు. పరిశ్రమల ఏర్పాటుతో స్థానికంగా ఉద్యోగాలు కల్పన సాధ్యమవుతుందన్నారు. రాష్ట్ర ఆదాయం కూడా గణనీయంగా పెరుగుతుందన్నారు. తద్వారా నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ మహాకూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యం







**పామర్రు అక్టోబర్ 20 మేజర్ న్యూస్ :** గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా తమకూటమి ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమం నిర్వహిస్తోందని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని పెదపారుపూడి మండలంలో వివిధ గ్రామాల్లో ఆదివారం పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి పనులకు భూమి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తమకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 120 రోజుల్లోనే గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి గ్రామంలోనూ నూరు శాతం సీసీ రోడ్ల ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను అనుసంధానించి ఈ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ల సారథ్యంలో అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. రానున్న కాలంలో మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. పల్లెసీమలు అభివృద్ధి బాటలో పయనించినప్పుడే ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండగలరని ఆయన పేర్కొన్నారు.

మండలంలోని యలమర్రు, భూషణ గుళ్ళ, చినపారుపూడి గ్రామాల్లో ఆయన ఆదివారం విస్తృతంగా పర్యటించి సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాలలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి (చంటి) అపార్టీ నాయకులు సూరపనేని సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా ఆయా గ్రామాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జగజీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# గ్రామీణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** గ్రామీణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. ఆదివారం చల్లపల్లి మండలం లక్ష్మీపురంలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమం జరిగింది. గ్రామంలో ఉపాధి నిధులు రూ. 85 లక్షల 65 వేలతో నిర్మించ తలపెట్టిన 18 సీసీ రోడ్ల నిర్మాణ పనులకు వెంకట్రామ్ భూమి పూజ చేశారు. ముందుగా గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు, ఉప సర్పంచ్ దాసరి సురేష్ ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకులు సజ్జా చలపతిరావు, చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీటీసీలు మాలెంపాటి శ్రీనివాసరావు, నూకల వెంకటేశ్వరరావు, టీడీపీ గ్రామ అధ్యక్షులు గొరిపర్తి సుబ్బారావు, నాయకులు కొల్లి రమేష్, జనసేన పార్టీ నియోజకవర్గ ఐటీ కో-ఆర్డినేటర్ సూదాని నందగోపాల్, చల్లపల్లి పట్టణ అధ్యక్షులు బొందలపాటి వీరబాబు, నాయకులు తోట మురళీకృష్ణ, గోళ్ళ ప్రసాద్, అడపా రవి, బొందలపాటి సాంబశివరావు, బోలెం వెంకటేశ్వరరావు, సూదాని పూర్ణ, మడమల రంజిత్, తోట మురళీకృష్ణ సోమరౌతు చిన్మయి కృష్ణ, వాసన దుర్గాప్రసాద్, తోట చంటి, మద్దాల ఆంటోని, దోనేపూడి శిరీష, జి.వెంకట సుబ్బమ్మ, పంచాయతీ ఈఓ సిహెచ్.ఉమామహేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.



## కొత్తూరు తాడేపల్లిలో పల్లెపండుగ

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** విజయవాడ రూరల్ మండలంలోని కొత్తూరు తాడేపల్లిలో 1527 మీటర్ల పొడవునా 5 రహదారుల నిర్మాణానికి రూ. 1.9 కోట్లు మంజూరు చేసినట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు. కొత్తూరు తాడేపల్లిలో పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధులతో రహదారుల నిర్మాణానికి ఆదివారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు కృష్ణప్రసాదు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గంలో పల్లెపండుగ కార్యక్రమం ఘనంగా జరిగిందన్నారు. నేటితో ఈ కార్యక్రమం ముగుస్తుందన్నారు. రెండు వారాల్లో రహదారుల అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులకు, టీడీపీ, జనసేన, బీజేపీ కుటుంబ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు రికార్డు స్థాయిలో నిధులు కేటాయించిన సీఎం చంద్రబాబుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలిపారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ మహాకూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చేకూరు వారి పంచల వేడుకల్లో ఎమ్మెల్యే కృష్ణప్రసాదు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండలంలోని వెలగలేరు గ్రామంలోచేకూరు వారి పంచల వేడుకల్లో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. జి.కొండూరు మండలంలోని వెలగలేరులో లోకేష్ ప్రసాద్, జయంత్ పంచెల వేడుక చనమోలు వారి కళ్యాణమండపంలో ఆదివారం జరిగింది. ఈ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణప్రసాదు చిన్నారులను ఆశీర్వదించారు. వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చల్లపల్లి హిందూ శ్మశానవాటికకు రూ.10 లక్షల విరాళం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** హిందూ స్మశాన వాటికకు గ్రామ ప్రముఖులు సజ్జ చలపతి రావు రూ.10 లక్షలు విరాళం అందించారు. గతంలో శ్మశాన వాటికకు 10 లక్షల భూరి విరాళం ప్రకటించి, మొదటి దఫా 5 లక్షలు ఇచ్చిన సజ్జా చలపతిరావు ఆదివారం మరో 5 లక్షలు స్థానిక శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో స్వచ్ఛ సుందర చల్లపల్లి రథ సారథులు డాక్టర్ డి ఆర్ కే ప్రసాద్, పద్మావతి దంపతులకు అందజేశి వాగ్దానాన్ని నెరవేర్చుకున్నారు. ఈ సందర్భంగా చలపతిరావు కు డి ఆర్ కే దంపతులు కృత్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పైడిపాముల కృష్ణ కుమారి పాల్గొన్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తాం



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** ఈ నెల 21 వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలను కోరారు.

## వెంకటేశ్వరరావు మృతి చాలా బాధాకరం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరు మండలం చెవుటూరుకు చెందిన యువకులు దున్నా వెంకటేశ్వరరావు మృతి చాలా బాధాకరమని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు. చెవుటూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్తిపాటి ఆదామ్‌ని, వారి కుటుంబ సభ్యులను శాసన సభ్యులు కృష్ణప్రసాద్ ఆదివారం పరామర్శించారు. ఆదామ్ అల్లుడు దున్న వెంకటేశ్వరరావు గుండెపోటుతో అకాల మరణం చెందారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. మైలవరం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహన్రావు (గాంధీ), తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ కౌన్సిలర్ నాగసుధకి ఘననివాళి



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** కొండపల్లి మున్సిపాలిటీ 7వ వార్డు కౌన్సిలర్ కుమ్మరి నాగసుధ ఇటీవల అకస్మాత్తుగా మృతి చెందిన విషయం తెలిసిందే. నేడు ఆదివారం కొండపల్లి ఆర్.సి.ఎం కాలనీలో సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు కుమ్మరి నాగసుధ చిత్రపటానికి పుష్పములు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ మహాకూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## వల్లూరు పాలెంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన




**పామర్రు అక్టోబర్ 20 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గ పరిధిలోని తోట్లవల్లూరు మండలం వల్లూరుపాలెం గ్రామంలో నూతన సిసి రోడ్ల నిర్మాణానికి గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఆదివారం శంకుస్థాపన చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన నిధులతో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా సిసి రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు గ్రామ సర్పంచ్ కొనకళ్ళ రాజ్యలక్ష్మి తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామాల అభివృద్ధిలో భాగంగా సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్‌లో సారథ్యంలో గ్రామాలు అభివృద్ధి బాటలో పయనించనున్నాయన్నారు. స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా చొరవతో తమ గ్రామానికి మంజూరైన నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెన్నుపాటి పూర్ణచంద్రరావు, కొనకళ్ళ వాసు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఐకాన్‌లో చెస్ ఫెస్టివల్





## దేశ, విదేశాల నుంచి హాజరు కానున్న చెస్ క్రీడాకారులు

## ఈ టోర్నమెంట్స్ 6 రోజుల పాటు నిర్వహించేలా ఏర్పాట్లు సిద్ధం

## 9 రౌండ్స్‌లో పోటీలు.. మొత్తంగా రూ. 15 లక్షల ప్రైజ్ మనీ

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఐకాన్ పబ్లిక్ స్కూల్ పెట్టిందే క్రీడల కోసమని.. ఆ ధ్యేయంగానే తాము పనిచేస్తున్నామని, అతి పెద్ద చెస్ పండుగను విజయవాడలో నిర్వహించుకోవడం మనందరికీ గర్వకారణమని ఐకాన్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ కొండిశెట్టి రాజేంద్ర పేర్కొన్నారు. ఆదివారం సీతారాంపురం జంక్షన్‌లో ఉన్న ఐకాన్ పబ్లిక్ స్కూలులో విలేకరుల సమావేశంలో నిర్వహించగా రాజేంద్ర మాట్లాడారు. ఈ నెల 22 నుంచి 27వ తేదీ వరకు భారతీయ నవీన క్రీడా ఉత్సవ్ పేరుతో మొట్టమొదటి ఇంటర్నేషనల్ ఫిడే చెస్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామన్నారు. బీఎన్ కె.యు వారు సహకరించమని కోరడంతో మా స్కూల్‌లో వారికి చక్కని వేదికను కల్పించి ఈ టోర్నమెంట్స్ 6 రోజులు పాటు నిర్వహించుకునేలా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. 1000 మంది వరకు పోటీల్లో పాల్గొనే అవకాశముందని, ఫెడ్ రేటింగ్ చెస్ టోర్నమెంట్స్ కావడంతో పాటు పోటీల్లో పాల్గొన్న వారికి ర్యాంక్స్ జోడవుతాయన్నారు. టోర్నమెంట్ కన్వీనర్ ఖాసీం మాట్లాడుతూ ప్రపంచస్థాయి రికార్డును సృష్టించేందుకు విజయవాడలో తాము ఈ టోర్నమెంట్స్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ చెస్ ఫెస్టివల్ నిర్వహించేందుకు ఐకాన్ స్కూల్ రాజేంద్రను సంప్రదించిన వెంటనే స్కూల్‌కు వారం రోజుల పాటు సెలవులు ప్రకటించి టోర్నమెంట్ నిర్వహించడానికి ఎంతగానో సహకరిస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్‌లోనే అతిపెద్ద నగదు బహుమతితో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, 9 రౌండ్స్ లో పోటీలు జరుగగా, గెలిచిన వారికి ఆయా స్థాయిలలో రూ. 15 లక్షల వరకు ప్రైజ్ మనీ ఇస్తామన్నారు. బీఎన్ కెయు కార్యదర్శి విత్తనాల కుమార్ మాట్లాడుతూ ఈ టోర్నమెంట్స్ ఓపేన్, రాపిడ్, బ్లిడ్జ్ మూడు విధానాల్లో జరుగుతాయన్నారు. టాప్ 17 లైవ్ బోర్స్ ద్వారా ఈ టోర్నమెంట్ నిర్వహణ ఉంటుందని, ఇద్దరు గ్రాండ్ మాస్టర్స్, 14 మంది ఇంటర్నేషనల్ ప్లేయర్స్, మరో 20 మంది టైటిల్ ప్లేయర్స్ రిజిస్టారయ్యారన్నారు. ఇండియా, కెన్యా, యుఎస్ఏ మూడు ఫెడరేషన్స్ ఆడుతున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్ నిర్వహించుకునేందుకు అనసుతి ఇచ్చిన ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్, ఫీడే ఫెడరేషన్, ఆంధ్రా చెస్ అసోసియేషన్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, మొత్తంగా 20 మంది నిర్వాహకుల పర్యవేక్షణలో ఈ పోటీలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ సెక్రటరీ ఉదయ్ కుమార్ నాయుడు, తాళ్ల నరేష్, విజయవాడ చెస్ అసోసియేషన్ సభ్యులు రాజీవ్, అక్బర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో, పీఆర్ఏఈతో కలిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన పొన్నం బాలాజీ







**పెనుగంచిప్రోలు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన పల్లె పండుగ కార్యక్రమంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య పిలుపుమేరకు, మండల అధ్యక్షులు చింతల సీతారామయ్య ఆదేశాలతో గుమ్మడిదూరు గ్రామంలో ఎంపీడీవో జె శ్రీను, పి ఆర్ ఎ ఈ సుందరయ్యతో కలిసి పొన్నం బాలాజీ పాల్గొని గుమ్మడిదూరు వెల్దుర్తిపాడు గ్రామాల రోడ్లకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భం గా పొన్నం బాలాజీ మాట్లాడుతూ గుమ్మడిదూరు వెల్దుర్తిపాడు గ్రామాన్ని అభి వృద్ధి పథంలో నడిపించడానికి నా పాత్ర ఉన్నందుకు ఎంతో సంతోషిస్తు న్నానని, అభివృద్ధి అంటే తెలుగుదేశం అని తెలుగుదేశం అంటే అభివృద్ధి అని, గ్రామాల్లో పూర్తిస్థాయిలో సిసి రోడ్లను వేసి అదేవిధంగా డ్రైనేజీలు కూ డా పూర్తిస్థాయిలో నిర్మించడానికి తన వంతు కృషి చేస్తానని పేదల పట్ల ఎప్పుడు తెలుగుదేశం పార్టీ శ్రద్ధ శుద్ధితో పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీఓ జె.శ్రీను, పీఆర్ ఏఈ సుందర రామయ్య, గుమ్మడిదూరు సర్పంచ్ నక్క కమలమ్మ, మాజీ డిసిసి ప్రెసిడెంట్ యార్లగడ్డ విశ్వనాథం, తెలుగు యువత సామినేని సైదేశ్వర రావు, కంచెటి రమేష్, చావాల శ్రీను, నక్క రత్నం,వెల్దుర్తిపాడు తెలుగుదేశం సీనియర్ నాయకులు బండి నాగేశ్వ రరావు, రాచావుల అంజిబాబు, సచివాలయ సిబ్బంది తమ్మవరపు బుచ్చిబాబు, వీణ వాసంతి గుమ్మడిదూరు ఫీల్డ్ అసిస్టెంట్ నక్క అజరయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పల్లె పండుగ ద్వారా పల్లెలకు పూర్వ వైభవం



**జగ్గయ్యపేట మేజర్ న్యూస్ :** పల్లెలకు పూర్వ వైభవం తెచ్చేందుకు పల్లె పండుగ పేరుతో కూటమి ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు శ్రీకారం చుట్టిందని జగ్గయ్యపేట,ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ టతాతయ్యఉ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "పల్లె పండుగ "కార్యక్రమంలో భాగంగా ఆదివారం జగ్గయ్యపేట నియోజకవర్గం, పెనుగంచిప్రోలు మండలం, గ్రామంలోని 80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించుచున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు, ముండ్లపాడు గ్రామంలోని 30 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించుచున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆదివారం స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులతో, అధికా రులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వములో పల్లెల్లో అభివృద్ధి పండుగే లక్ష్యంగా పని చేస్తామని పేర్కొన్నారు. ప్రధాని మోడీ చేయూతతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారాలతో గ్రామాల్లో ప్రగతికి బాటలు వేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చింతల వెంకట సీతారామయ్య, నాయకులు, గ్రామ సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అబ్దుల్ కలాం జాతీయ అవార్డు సాబుజాన్‌కు ప్రధానం

**బంటుమిల్లి మేజర్ న్యూస్ :** డాక్టర్ ఏ.పీ.జే. అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభా అవార్డును సెయింట్ జాన్స్ మోడల్ హై స్కూల్ కృష్ణాజిల్లా బంటుమిల్లి చెందిన సాబుజాన్‌కు ఎమ్మెల్సీ కే.ఎస్. లక్ష్మారావు అందజేశారు. సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ అండ్ టీచర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆదివారం గుంటూరులో ఆంధ్ర క్రిస్టియన్ కాలేజీలో ఈ అవార్డును ఎమ్మెల్సీ కే.ఎస్. లక్ష్మారావు సెయింట్ జాన్స్ మోడల్ హై స్కూల్ కృష్ణాజిల్లా బంటుమిల్లి చెందిన సాబుజాన్‌కు అందజేశారు. విద్యారంగంలో విశిష్ట సేవలు అందించినందుకు, ప్రైవేటు విద్యా సంస్థల అభివృద్ధికి కృషి చేసి, ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ స్థాయికి చేర్చినందుకు ఈ అవార్డు లభించినట్ల సాబుజాన్ తెలిపారు. పెడన నియోజకవర్గం ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఝాన్సీసాబు, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు అవార్డు గ్రహీత సాబుజాన్‌కు అభినందనలు తెలియజేశారు.

## కోటి రూపాయల అభివృద్ధి పనులకు భూమిపూజ



**చందర్లపాడు, అక్టోబర్ 20, మేజర్ న్యూస్:** పల్లెలు ప్రగతి పథంలో నడిపించేందుకు గాను కూటమి ప్రభుత్వం 'పల్లె పండగ' నిర్వహిస్తోందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండలం కేంద్రంలో ఆదివారం పల్లె పండగ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు ఒక కోటి రూపాయల రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు అజెండా అని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. ఉపాధి హామీ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులతో గ్రామాలలో పండుగ వాతావరణం నెలకుందన్నారు. పల్లె పండుగతో గ్రామాలు, పల్లెలలో నూతన వెలుగులు సంతరించుకుంటాయని పేర్కొన్నారు. మండలంలో రూ. 5 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం సంతోషకరమని తెలిపారు. గ్రామాలలో సదుపాయాల కల్పనతోనే అభివృద్ధి సాధ్యమని ఈ సందర్భంగా సౌమ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, గ్రామ మండల పార్టీ నేతలు, కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999